## మూలగుంటపాడులో నూతన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**శింగరాయకొండ జనసాక్షి:** సింగరాయకొండ మండలం మూలగుంట పాడు పొనుగోటివారిపాలెం కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున ప్రకాశం జిల్లా కొండపి తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యులు హ్యాట్రిక్ నాయకుడు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, సచివాలయం వాలంటరీ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం భాస్కర్ మాదిగ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సచివాలయం గ్రామ సర్వేయర్ సమక్షంలో పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.

## కూటమి ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి



**కందుకూరు జనసాక్షి:** కూటమి ప్రభుత్వం చేపడుతున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను మాలలు తిప్పి కొట్టాలని కందుకూరు డివిజన్ మాల మహానాడు అధ్యక్షులు లింగాబత్తిన బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ 341 ఆర్టికల్‌ను విస్మరించి రాష్ట్రాలకు ప్రతిపత్తిని కల్పించి ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మాలలకు తీరని అన్యాయం చేస్తుందని మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఆరోపించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం మాల ఉద్యోగుల సంఘం, మాల మహానాడు ఆధ్వర్యంలో కందుకూరు డివిజన్ అధ్యక్షులు లింగాబత్తిన బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సుప్రీం కోర్టు ఆగస్టు 1 ,2024 తేదీన ఎస్సీ వర్గీకరణపై భారత రాజ్యాంగాన్ని ప్రక్కనపెట్టి, పాలక పక్షాలు ఏమి కోరుకున్నాయో అలా తీర్పు రూపంలో అభిప్రాయం వ్యక్తం చేసింది. ఆర్టికల్ 341,14,15,16 లను కూడా పరిగణలోకి తీసుకోలేదు. కేంద్రంలో ఉన్న బీజేపీ,తెలంగాణ కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ కూటమి పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన రీతిలో దళితుల మధ్య తీవ్రమైన చీలికను సృష్టించి



సుప్రీం కోర్టు తీర్పును ఇవ్వడం అసంబద్ధం, అన్యాయం అని పేర్కొన్నారు. వర్గీకరణపై భారత సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని ఆసరా చేసుకుని దళిత వ్యతిరేక చంద్రబాబు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి దళితులను నిలువునా చీల్చి మాలలను దోపిడీదారులుగా చిత్రించి మాదిగ, దాని ఉపకులాలపై అధిక ప్రేమ కురిపించి మాలలకు తీవ్ర అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వర్గీకరణ చేయడం ద్వారా అధిక జనులైన మాలలను ప్రక్కన పెట్టీ తెలంగాణలో, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మాదిగలకు ఎక్కువ శాతం, మాలలకు తక్కువ శాతం రిజర్వేషన్స్ కోటా నిర్ణయించడం అన్యాయమన్నారు. అసంబద్ధ అశాస్త్రీయ రోస్టర్ పాయింట్స్ ద్వారా మాలలకు ఉద్యోగాలే దక్కని పరిస్థితి ఉందని తెలిపారు. నిరుద్యోగ యువత మాలకులంలో తీవ్ర అసంతృప్తి గురి అవుతున్నారు. దేశంలోని ఏ రాష్ట్రం అసలు వర్గీకరణ ఊసే ఎత్తకపోతే దళిత వ్యతిరేకి, మాల వ్యతిరేకి చంద్రబాబు, రేవంత్‌రెడ్డి ఉరకల పరుగులతో మాదిగ సామాజిక వర్గాన్ని నెత్తిన ఎత్తుకుని అంతే సామాజిక స్థితి ఉన్న మాలలను పూర్తిగా రిజర్వేషన్స్ నుండి తొలగించాలని చూస్తున్నారన్నారు. దీన్ని నిరసిస్తూ మాల మహానాడు,మాలఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయక త్వంలో కందుకూరు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పాలేటి. కోటేశ్వరరావు, చార్వాక, గేరా చిరంజీవి,బొట్లగుంటశ్రీనివాసులు,దమ్ము థామస్, అడ్వకేట్ కోటయ్య, ధర్మయ్య, పొనుగోటిరామారావ, చెక్క సింగయ్య,పంది కోటేశ్వరరావు, బాలాజీ రమణయ్య, గేరా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమం అందించడంలో ఏపీదే ప్రథమ స్థానం-ఎమ్మెల్యే





**లింగసముద్రం జనసాక్షి:** భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. లింగసముద్రం మండలంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా 714 వితంతు పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో భర్త పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన తరువాత భార్యలకు ఇచ్చే వితంతువు పెన్షన్‌లను కూడా ఇవ్వలేదని, కానీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారథ్యంలోని ప్రభుత్వం వచ్చాక భర్త చనిపోయిన నెలరోజుల లోపే తిరిగి పెన్షన్ అందిస్తున్నామని చెప్పుకోవడానికి ఎంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు.

గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఏ హామీని పూర్తిగా అమలు చేయలేదని కానీ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ హామీలలో 90 శాతం హామీలను నెరవేర్చామని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంబటే వృద్ధులకు 3వేల రూపాయల పెన్షన్ ఇస్తానని చెప్పి మాట తప్పిన జగన్ మోహన్‌రెడ్డి సంవత్సరానికి 250 మాత్రమే పెంచి 5 సంవత్సరాలలో పెన్షన్ 3వేల రూపాయలు చేశారని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు వితంతువులకు 4వేలు, వికలాంగులకు 6వేలు, శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలను అందించడం జరుగుతుందని తెలియజేశారు. గత ఐదేళ్లలో చేసిన విధ్వంసం సరిపోదన్నట్టుగా, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారని, అక్రమాలు చేసి కోట్ల రూపాయల సంపాదించుకుని జైలులో ఉన్న నేతలకు పరామర్శలు, ఆడవారిపై అసభ్యకరంగా మాట్లాడిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని జగన్ పరామర్శించాడు అంటే మహిళలకు వైసీపీ ఇచ్చే గౌరవం ఏంటో తెలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. రేపు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రైతులకు సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ పార్టీ నాయకులు అడపా రంగయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, అడపా నరసయ్య, దేవకి సుబ్రహ్మణ్యం, అర్దాకుల సత్యం, పూరిమెట్ల బాలకోటయ్య, చిరుతోటి బాలకోటయ్య, బింకం శేషయ్య కిలారి రమణయ్య, కొట్టే శేషాద్రి నాయుడు, బొచ్చు మాల్యాద్రి, చెంబేటి రమేష్, జంపాల శివ, అంబవరపు వెంకట రాములు, ఏలిపాటి శ్రీనివాసులు, వంకాయల పాటి మాల్యాద్రి, సోంపల్లి మనోహర్, బోయిళ్ళ కొండపనాయుడు, బ్రహ్మారెడ్డి, ఉన్నం వీరాస్వామి, మాలకొండయ్య, గొర్రెపాటి సాంబయ్య, నాయిబ్ రసూల్, పల్లపోతు వెంగళరావు, మద్దెల రామారావు, కిలారి కొండయ్య, పొంకం బ్రహ్మయ్య గొల్లపల్లి వెంకటేశ్వర్లు, బోడి సురేష్, రవిబాబు, జనసేన నాయకులు కొణిదెల శీను అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం సమన్వయం చేస్తూ రాష్ట్రం అభివృద్ధి





**లింగసముద్రం జనసాక్షి:** అభివృద్ధి సంక్షేమం సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మండలం కేంద్రమైన లింగసముద్రం పంచాయితీలోని ఎస్టీ కాలనీలో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయటం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనకు నిదర్శనమని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పరంగా అట్టడుగు స్థాయికి దిగజారిన రాష్ట్రాన్ని ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వంలో గాడిలో పెట్టిందని అభివృద్ధిలో రాష్ట్రం దూసుకు వెళ్తుందని తెలిపారు. పంచాయితీలోని ఎస్టీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ పనితీరును వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో యువ నాయకులు నారా లోకేష్ కృషితో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడానికి అనేక దిగ్గజ కంపెనీలు క్యూ కడుతున్నాయని వాటి ద్వారా లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకు తాయని చెప్పారు. ఎన్నికల హామీలు భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేశామని, దీపం పథకం ద్వారా ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని కల్పిస్తున్నామని, నిరుద్యోగుల కొరకు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్నామని రైతుల పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రేపు దర్శిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రైతులు ఖాతాలోకి నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ పార్టీ నాయకులు అడపా రంగయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, అడపా నరసయ్య, దేవకి సుబ్రహ్మణ్యం, అర్దాకుల సత్యం, పూరిమెట్ల బాలకోటయ్య, చిరుతోటి బాలకోటయ్య, బింకం శేషయ్య కిలారి రమణయ్య, కొట్టే శేషాద్రి నాయుడు, బొచ్చు మాల్యాద్రి, చెంబేటి రమేష్, జంపాల శివ, అంబవరపు వెంకట రాములు,ఏలిపాటి శ్రీనివాసులు, వంకాయలపాటి మాల్యాద్రి, సోంపల్లి మనోహర్, బోయిళ్ళ కొండపనాయుడు, బ్రహ్మారెడ్డి, ఉన్నం వీరాస్వామి, మాలకొండయ్య, గొర్రెపాటి సాంబయ్య, నాయిబ్ రసూల్, పల్లపోతు వెంగళరావు, మద్దెల రామారావు, కిలారి కొండయ్య, పొంకం బ్రహ్మయ్య గొల్లపల్లి వెంకటేశ్వర్లు, బోడి సురేష్, రవిబాబు, జనసేన నాయకులు కొణిదెల శీను అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.